# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 94 పేజీలు - 06 వెల - 02/- బుధవారం 26 ఫిబ్రవరి 2025




- లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
- బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి25:** ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశం చటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు

వివరాలు 2లో



- ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తి
- ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..
- నేటి నుంచి రాకపోకలు

## పండుగ రోజే ఫ్లైఓవర్

# అందుబాటులోకి...

**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి25:** హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు..

వివరాలు 2లో

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని

# బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే
- హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్
- కాంగ్రెస్ అంటేనే కరువు : మాజీ మంత్రి కేటీఆర్

**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి25:** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం





బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు

వివరాలు 2లో



# 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోటాపోటీ నేతల రాకతో ముగిసిన ప్రచారం
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**అక్షర వేదం/నిజామాబాద్,ఫిబ్రవరి25:** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ

వివరాలు 2లో

# ఎన్నో ఏళ్ల కల... నెరవేరబోతున్న వేళ..

- మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు



**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి25:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభు త్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్ కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ

వివరాలు 2లో



# మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?
- చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?
- మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేడు : సీతక్క

**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి25:** మత రాజకీయాలు తప్ప బీజేపీకీ ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో

వివరాలు 2లో

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

- ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**అక్షర వేదం/నల్లగొండ,ఫిబ్రవరి25:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తు



న్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ,

వివరాలు 2లో

# ఫిరాయింపు ఎంఎల్‌ఎల కేసు

- మార్చి 4కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి25:** పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎల వ్యవహారంపై సుప్రీంకోర్టు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన తమ పది మంది ఎంఎల్ఎలను అనర్హులుగా ప్రకటించాలంటూ బిఆర్ఎస్ పార్టీ వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి విదితమే. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా రీజనబుల్ టైం అంటే ఎంతో కచ్చితంగా చెప్పాలంటూ తెలంగాణ స్పీకర్‌ను కోరింది. ఫిరాయింపు ఎంఎల్ఎలపై చర్యల కోసం రీజనబుల్ టైం కోసం స్పీకర్ ఎదురు చేస్తున్నారని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మరోసారి సుప్రీంకోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదించింది. ఈ నేపథ్యంలో ఆ రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నిస్తూ విచారణ వాయిదా వేసింది.మార్చి 4వ తేదీన బిఆర్ఎస్ పిటిషన్లపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం మరోసారి విచారించనుంది. ఎంఎల్ఎలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా 10

వివరాలు 2లో

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)


ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.





## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷–టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్లు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్లు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్– 285, వికారాబాద్ జిల్లా– 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా– 15 వేలు, నారాయణపేట జిల్లా– 12 వేలు, వనపర్తి జిల్లా– 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా– 13 వేలు, గద్వాల్ జిల్లా– 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా– 6 వేలు, రంగారెడ్డి జిల్లా– 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## ఫిరాయింపు ఎంఎల్ఎల కేసు

(మొదటి పేజీ తరువాయి)

మంది విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ ఎంఎల్ఎ పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ వేశారు. అలాగే, ఎంఎల్ఎలపై అనర్హత విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరో పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లను కలిపి ద్విసభ్య ధర్మాసనం విచారిస్తోంది. ఆ పది మంది ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేసేలా తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ సుప్రీంకోర్టును అభ్యర్థిస్తోంది. ఈ క్రమంలో గత వాదనల్లో తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి విదితమే. తగిన సమయం, సరైన సమయం అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎంఎల్ఎల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహాన్ని కనబర్చింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నిబంధనల ప్రకారం పార్టీ మారిన ఎంఎల్ఎలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని గత విచారణలో అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు జోక్యం తర్వాతే స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయని బిఆర్ఎస్ అంటోంది. కాగా, పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే తామే కలుగజేసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానిస్తూ విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## రైతు పొలంలో నోట్ల కట్టాలు..?



**అక్షర వేదం/నల్లగొండ,ఫిబ్రవరి25:** రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి–అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకు న్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

## 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలకు దూరంగా ఉంది. పట్టభద్రుల స్థానంలో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థుల మధ్య ముక్కోణపు వార్ జరుగనుంది. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున పార్టీ అగ్రనేతలు ప్రచారం చేశారు.. కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. బీజేపీ అభ్యర్థికి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం చేశారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3,55,159 మంది పట్టబద్ర ఓటర్లు, 27088 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ స్థానంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు అధికారులు. ఈనెల 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే.. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది పోటీలో ఉండగా..మొత్తం ఓటర్లు 3,41,313 మంది ఉండగా పురుషులు 2,18,060 మంది, మహిళలు 1,23,250 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో టీచర్ల స్థానంలో 15 మంది పోటీ ఉండగా మొత్తం ఓటర్లు 25,921 మంది ఉండగా పురుషులు 16,364 మంది, మహిళలు 9,557 మంది ఉన్నారు. వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 19 మంది పోటీలో ఉండగా.. మొత్తం ఓటర్లు 24,905 మంది ఉండగా పురుషులు 14,940 మంది, మహిళలు 9,965 మంది ఉన్నారు.





# మంథనిలో బంగారం షాప్ యజమానులు పరార్

**అక్షర వేదం/మంథని:** కొన్ని రోజుల క్రితం గోదావరిఖనిలో ప్రముఖ బంగారం షాపు యాజమని రూ.10 కోట్లతో ఉడాయించగా,నేడు మంథనిలో ప్రముఖ బంగారం షాప్ యజమానులు పరారయ్యారు.ఈ వార్త మంథని పట్టణంలో సంచలనం రేపుతుంది. ఇతర రాష్ట్రానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు మంథనిలో గత 30 సంవత్సరాల క్రితం ఇక్కడ స్థిరపడ్డారు.తండ్రితో పాటు కుమారులు రెండు బంగారం షాపులు ఏర్పాటు చేసి ప్రజలను నమ్మించి కోట్లు అప్పులు చేసి ఉడాయించినట్లు తెలుస్తుంది. మంథని పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు తన కూతురు పెళ్లి కోసం ఏడు తులాల బంగారం ఇచ్చినట్లు తెలుస్తోంది.కుటుంబ సభ్యులు అందరూ హెూల్ స్విచ్ ఆఫ్ చేయడంతో వారు పరారైనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. నాలుగు రోజులకు సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడంతో షాపు తెరవకపోవడంతో ఎవరికీ కనిపించకుండా పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.ఈ విషయం మంథని పట్టణమంతా వ్యాపించడంతో అతనికి ఎవరెవరు అప్ప ఇచ్చారు.?ఎవరు బంగారం ఇచ్చారనే పూర్తి సమాచారం తెలియాల్సి వుంది. ఈ విషయంపై మంథని ఎస్ఐ దేగ రమేష్ ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎలక్షన్ల ప్రచారంలో మాజీ జెడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్



**అక్షరవేదం/రామగిరి:** మంగళవారం ఆదివారం పేట గ్రామం లో పట్టభద్రుల ఎలక్షన్స్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డి ని గ్రాడ్యుయేట్స్ మీ అమూల్యమైన ఓట్లు రెండవ నెంబర్ పైన వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని గ్రామం లోని పట్టభద్రుల ప్రతి గడప కీ వెళ్లి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్ గ్రామ అధ్యక్షులు మైదం బుచ్చయ్య,మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం,ఉప సర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి,నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి,కిషన్ రెడ్డి,చెవుల కోటి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్,కోశాధికారి కన్నూరి వంశీ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేగంపేటలో కరెంటు స్తంభాల ఏర్పాటు

**అక్షరవేదం/రామగిరి:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని బాపురావు పల్లె ఎస్సీ కాలనీలో మంగళవారం కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసినట్లు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ తెలిపారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి రవి గ్రామంలోని మధ్య స్తంభాలు విరిగిపోయే దశలో ఉన్న స్తంభాలు ఎక్స్టెన్షన్ స్తంభాల సమస్యని ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగంపేట గ్రామానికి నలభై విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు.కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్,దాసరి శివ,ముత్తె చంద్రమౌళి,ఇల్లందుల సంజీవ్,నర్సయ్య శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజ సమస్యలను పట్టించుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది రంగన్న

- చెత్తను తీసుకు వెళ్లడానికి వచ్చిన చెత్త బండి ప్రజలు చెత్త వేసిన వెంటనే అదే వీధుల్లో రాష్ డ్రైవింగ్‌తో చెత్త కింద పడేటట్లు నడుపుతున్నారు





**అక్షర వేదం గద్వాల/ అయిజ:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్ పురం గ్రామం పూర్తిగా వివరాల్లోకి వెళితే గ్రామంలో మురికి కాలువలు టైమింగ్ ప్రకారం క్లీన్ చేయకపోవడం వలన దోమలు దుర్వాసన తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు బ్లీచింగ్ పౌడర్ మెయిన్ రోడ్ లో మాత్రమే చల్లడం లోపల సందులలో వీధుల్లో అసలు పట్టించుకోకపోవడం వల్ల దోమల వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు చెత్తను తీసుకు వెళ్లడానికి ఇష్టమొచ్చిన టైమింగ్ లో వస్తున్నారు ప్రజలు ఇదేంటి మీకు నచ్చినపుడు చెత్త తీసుకు వెళ్ళడానికి వస్తే ఎలా అనీ ప్రజలు ప్రశ్నిస్తే నేను వచ్చినప్పుడే మీరు చెత్త తీసుకొని వచ్చి వెయ్యాలి మీరు అడగడం ఏంటి నన్ను అని దౌర్జన్యంగా మాట్లాడుతున్నటువంటి ట్రాక్టర్ డ్రైవర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ను ఇష్టం వచ్చినట్టు డ్రైవింగ్ చేయడం సినిమా పాటలతో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా సౌండ్ పెట్టడం గ్రామంలో చిన్నచిన్న సందులలో రాష్ డ్రైవింగ్ చేయడం చిన్నపిల్లలు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇది ఏంటి ఇలాగేనా డ్రైవింగ్ చేయడం గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ను అని ప్రజలు ప్రశ్నిస్తే నా ఇష్టం నా ట్రాక్టర్ నా కథ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు దీనిపైన ప్రజలు పంచాయతీ సెక్రెటరీ రంగన్నకు ప్రజలు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అయినా పట్టించుకోని విధంగా వ్యవహరిస్తున్నారు దీనిపైన ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు తీసుకోవలసినదిగా ఏక్లాస్ పురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను అరికట్టాలి

- నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతాం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**అక్షర వేదం/హైదరాబాద్ నారాయణగూడ, ఫిబ్రవరి 25:** మంగళవారం నాడు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ముక్యంగా నారాయణ, శ్రీచైతన్య, శ్రీ వశిష్ట ఇతర కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ఈ ప్రక్రియను అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 ప్రైవేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి, దాదాపు ప్రతి సంవత్సరం 4 నుండి 5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కళాశాలలో చేరుతున్నారు, కేవలం 500 పై చిలుకు ఉన్న కార్పోరేట్ కళాశాలలు మొత్తం విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకోవడానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయి, ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్లను, మరియు పీఆర్వో లను, నిరుద్యోగ యువతను పెట్టుకొని, వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో, రాయితీల పేరుతో , ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు, ఇంటర్ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు, కనీసం వారిని నివారించే ప్రయత్నం కూడా చేయడం లేదు, అని అన్నారు. ఇంటర్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేని యెడల ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది.ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ కి సంబందించిన వారిని విద్యార్థి తల్లిదండ్రులు తరిమి కొట్టాలని, ఏఐఎస్ఎఫ్ నాయకత్వం కూడా ఎక్కడికక్కడ అడ్డుకుంటాం అని తెలియజేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, విద్యావ్యాపారాన్ని అడ్డుకొని విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు,వాటిని అడ్డుకొని ,ఉన్నత విద్యామండలి "బి" కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కోరడం జరిగింది. సామిడి వంశీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యావ్యాపారాన్ని చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు హరీష్, లెనిన్, అరుణ్, అశ్విన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం విశ్రుత ప్రచారం

- బిజెపి మండల ఉపాధ్యక్షుడు సంపతి ఆదినారాయణ యాదవ్

**అక్షర వేదం/మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో బి జె పి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం బి జె పి మండల ఉపాధ్యక్షుడు సంపతి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేట్స్ ను కలసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి జె పి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య గౌడ్, మండల మోర్చా అధ్యక్షులు ఆరాల సైదులుతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఐపిఎస్



**అక్షర వేదం/గద్వాల:** రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాలలో విచారించాలని అలాగే జిల్లా లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లాఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత ఎస్సై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ట్రెస్పాస్ (అనుమతీ లేకుండా ఇతరులు భూమి లేదా ప్లాట్స్ లలో/ ఇండ్లలోకి వెళ్లి కబ్జా చేయడం) కేసులలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. జిల్లా లో నమోదు అవుతున్న రోడ్డు ప్రమాదాల కేసులలో అన్ని కోణలలో విచారణ చేపట్టి అది నిజంగానే ప్రమాదమా లేక మరెదైన కుట్ర ఉన్నదా వంటి అంశాల పై లోతుగా విచారణ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడం, హాట్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చోట బారికెడ్స్, లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్ వంటివీ ఆర్ %అ% బి వాళ్ళతో ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదు అయిన ప్రతి ప్రాపర్టీ కేసును పెండింగ్ లేకుండా సరైన సాక్ష దారాలు సేకరించి చేదించాలని అన్నారు. సస్పెక్ట్స్, రౌడీ షీటర్ ల ఇండ్లను తరచు సందర్శించి నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు భంగం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా లో పేకాట శిబిరాలు ఎక్కడ జరిగిన నిఘా ఉంచి పట్టుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల పై కూడా జిల్లా లో నిఘా ఉంచాలని , మహిళల పై ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని , షి టీమ్, బ్లూ కోల్ట్స్ ద్వారా విద్య సంస్థలు పరసర ప్రాంతాల్లో మాఫ్టి లో ఉండి నిఘా ఉంచాలని అన్నారు.సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన అమౌంట్ కోర్టు అనుమతి తో బాధితులకు అందజేయాలని అన్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, పోక్సో, ఎస్ సి/ఎస్ సి కేసులలో త్వరగా విచారణ చేపట్టి 60 రోజుల్లో కోర్టులలో చార్జ్ షీట్ చెయ్యాలని సూచించారు. రేపు శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలంపూర్ తో పాటు అవసరమైన దేవాలయాల దగ్గర బి/బి ను పకడ్బందీ గా ఏర్పాటు చేసుకోవాలని, రాబోయే లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్నా కేసులను సమీక్షించాలని ఆదేశించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. సమీక్ష అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో ఒకరు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన వాహనం ను గుర్తించి చేధించడం లో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రామకృష్ణ ను జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ తో అభినందించారు.ఈ సమావేశంలో డి .ఎస్పి వై.మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, గద్వాల్ ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టి.శ్రీను, రవి బాబు, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, డీసీ అర్బి ఎస్సై రజిత తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు

- మాజీ మేయర్ జక్క వెంకటెట్ రెడ్డి



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి ఫిబ్రవరి 25:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మేడిపల్లి శాఖ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సురకత్తుల చిరంజీవి రావు, సెక్రెటరీ సల్ల సురేందర్, కోశాధికారి జెట్టి శివకుమార్ మరియు కమిటీ సభ్యులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో, నగర అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించడంతో పాటు ప్రజలందరిని భాగస్వాములు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అడ్వైజర్లు కొలను సావిత్రి, ఆకుల మోహన్రావు, దేవులపల్లి వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులు చెదురు లలిత, కాకి వెంకట్ రెడ్డి, దాసరి రాజు, జాయింట్ సెక్రెటరీ మెరుగు కృష్ణ యాదవ్, ఆర్గనైజర్ సెక్రెటరీ కొత్రముల శ్రీరాములు గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లాది వెంకట్ రెడ్డి, కడరు రవీందర్, జాగర్లమూడి కోటేశ్వరరావు, గుగులోతు శాంత తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని పునః నిర్మించడానికి కట్టుబడి ఉన్నాం

- ఇంక్విలాబ్ సేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎం.హుస్సేన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షర వేదం) :** దేశ యువతకు సాధికారత కల్పించడానికి, సమగ్రత, నిర్భయ నాయకత్వం ఆధారంగా దేశాన్ని పునః నిర్మించడానికి ఇంక్విలాబ్ సేన పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎం.హుస్సేన్ అన్నారు. తమ ఉద్యమంలో చేరేందుకు ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న ఔత్సాహిక యువ నేతలకు ఇంక్విలాబ్ సేన పార్టీ తరపున మంగళవారం స్వాగతం పలికినట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ న్యాయం, సమానత్వం, పురోగతి యొక్క ఆదర్శాల పట్ల వారి నిబద్ధత సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకు రావాలనే తమ సంకల్పాన్ని బల పరుస్తుందని అన్నారు. ఈ విస్తరణలో కీలక పాత్ర పోషించిన ఈ చైతన్యవంతమైన వ్యక్తులకు, నాయకులకు అభినందనలు తెలియ జేస్తున్నామని అన్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం తమ సామూహిక పోరాటంలో వారి భాగస్వామ్యం కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని అన్నారు.



# బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయరా...

● శ్రీపాద ట్రస్టు ద్వారా ఒక్కరికైనా సాయం చేసిండ్లా ● చిన్నసారు పుట్టిన రోజున బీద బిడ్డ గుర్తుకు రాలేదా ● 40 ఏండ్ల అధికారానికి కాటారమే కేంద్ర బిందువు ● అబద్దాలతో సాయం చేసే స్థితిలో లేకుండా చేసిండ్లు ● కులాలను వాడుకోవడం తప్పా పైసా సాయం చేయరు ● మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అక్షర వేదం/మంథని:** తన ఉన్నత విద్యకు ఆర్థిక స్తోమత అడ్డుగా ఉందని, మెడికల్ సీటు వచ్చినా ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఓ బీదబిడ్డకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు రావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్న్న అనే బీద బిడ్డకు మెడికల్ సీటు వచ్చిందని, అయితే ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని, తన తండ్రి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడని సాయం చేయాలని నెల రోజుల క్రితం సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలు చక్కర్లు కొట్టాయని ఆయన తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారని, ఈ వేడుకలు నిర్వహించిన వారిలో ఎక్కువగా బీసీ, ఎస్సీ బిడ్డలే ఉన్నారన్నారు. అయితే వేడుకలు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీద బిడ్డ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా ఆ బీద బిడ్డకు సాయం చేస్తారని అనుకున్నానని, కానీ అలాంటి ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. స్వాతంత్రం వచ్చిన 78ఏండ్ల చరిత్రలో ఏనాడైనా శ్రీపాద ట్రస్టుద్వారా ఒక్క పేదవాడికి సాయం చేశారా అని ప్రశ్నించారు. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సింహబాగంలో కాటారం మండలం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి మెజార్టీ ఇచ్చే కాటారం మండలంలోని ఏ ఒక్కరికైనా సాయం చేశారో చెప్పాలన్నారు. కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇవ్వడంలో కాటారమే కీలక పాత్ర పోషించిందన్నారు. అలాంటి కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ బీద బిడ్డ తనకు సాయం చేయాలని కోరితే సాయం చేయకపోవడం విడ్డూరమన్నారు. తాను పదేళ్ల కాలంలో మెడికల్ సీట్లు వచ్చిన కనీసం ఐదుగురికి ఫీజు కట్టానని, మరికొంత మంది బీద బిడ్డలకు అమెరికా వెళ్లేందుకు సాయం చేశానన్నారు.కానీ తనపై అబద్దాలు, అబండాలు వేసి సమాజానికి దూరం చేశారని, కనీసం సాయం చేయలేని స్థితికి తీసుకువచ్చారని అన్నారు. బీదబిడ్డ జ్యోత్న్న మెడికల్ సీటు కోసం తాను సాయం చేయలేని పరిస్థితిలో ఉన్నానని ఆ కుటుంబం తనను క్షమించాలన్నారు. ఓట్లు వస్తెనే నోట్ల కట్టలతో వచ్చే నాయకులు కలెక్షన్ కోసం కార్యాలయాలు సైతం ఏర్పాటుచేశారని ఆయన ఆరోపించారు. అనేక ఏండ్లుగా అమెరికాలోనే ఉంటున్న దుద్దిళ్ల కుటుంబం తమ ఏ సంస్థ ద్వార నైనా బీద బిడ్డకు సాయం చేసే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయలేదని, ఈ మట్టిలో పుట్టిన వాళ్లు ప్రజాప్రతినిధులైతే ఏ విధమైన పాలన ఉంటుందో, మట్టితో సంబంధం లేకుండా ఉన్న వ్యక్తులకు అధికారం ఇస్తే ఎలా ఉంటారో ప్రజలు గమనించాలన్నారు. మన ఆకలి, కష్టాలుతెలియని వాళ్లు నోట్లతోనే అధికారం వస్తుందనే ఆలోచనలో ఉన్నారని, కులాలను వాడుకుంటారే తప్ప పైసా సాయం చేయరన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి ఆలోచన చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# కాటారం నియోజకవర్గంలో బస్టాండ్ పరిస్థితి




**అక్షరవేదం/కాటారం:** భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రం ఎంతో మంది ఔత్సాహికులైన పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతం నుంచి నిత్యం ప్రజలు, కార్మికులు,ఉద్యోగులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు.దీంతోపాటు సరిహద్దు రాష్ట్రాలను జిల్లాలను కలిపే కాటారం మండలం లో కనీసం బస్ షెల్టర్ కూడా లేకపోవడం విడ్డూరం.?? గోదావరిఖని,భూపాలపల్లి, కాళేశ్వరం, హనుమకొండ, వరంగల్,మంథని,కరీంనగర్ జిల్లాలకు వెళ్ళవలసిన ప్రయాణికులు కాటారం మండల కేంద్రానికి రాక తప్పదు. కాటారం మండలంలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మహిళ ప్రయాణికులు గంటల తరబడి రోడ్డుపైనే నిలబడవలసి వస్తుంది.ఎండకు ఎండుతూ వర్షం వస్తే తడవవలసిందే.??బస్ షెల్టర్ ఏర్పాటుతో పాటు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని భూపాలపల్లి డిపో మేనేజర్ కు ఎన్నిసార్లు ప్రయాణికుల సమస్యలను విన్నవించిన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. అక్కడ ప్రయాణికులకు బస్ షెల్టర్ కూర్చోడానికి బెంచ్ లు ఏర్పాటు చేస్తే నాకేంటి లాభం అన్నట్లు వ్యవహరిస్తుంది. ప్రయాణికుల శ్రేయస్సు ఆర్టీసీకి ముఖ్యం అని గొప్పలు చెప్పుకుంటున్న ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల ఇబ్బందులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు,స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా మండల కేంద్రంలో బస్సు షెల్టర్ ఏర్పాటు కల నెలవేరడం లేదు.పట్టించుకోని పాలకులు ఆర్టీసీ అధికారులు.గతంలో కాటారం మండల కేంద్రంలో బస్సు షెల్టర్ ఉండేది. అది శిథిలావస్థకు చేరడంతో అప్పటి నుంచి ప్రయాణికులకు కష్టాలు తప్పడంలేదు. మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించేందుకు ప్రభుత్వ భూమి ఉందని అక్కడే బస్టాండ్ నిర్మించాలని ప్రజలు అనేకమార్లు ఆర్టీసీ అధికారులకు,పాలకులకు మొరపెట్టుకున్న కార్యరూపం దాల్చడం లేదని ప్రజల భావన.ఇప్పటికైనా స్పందించి కాటారం మండల కేంద్రంలో బస్ షెల్టర్‌తో కూర్చోవడానికి బెంచీలు మహిళ ప్రయాణికులకు మరుగు దొడ్లు,టాయిలెట్లు నిర్మిం చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు కల్పించాలని వినతి

● తెలంగాణ వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షుడు నల్గొండ శీను ● ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య హామీ

**అక్షర వేదం/హైదరాబాద్, ఫిబ్రవరి 25:** కాంగ్రెస్స్ పార్టీ వికలాంగుల విభాగం, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ని కలిసి, ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇచ్చిన అధికారిక గజెట్ చట్టాల ప్రతులను, ఏఐసీసీ మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా క్యాబినెట్ ఆమోదం, గజిట్, నియమాలు జారీ తదితర అంశాలపై విస్తృతంగా వివరాలు, విధానాలపై ఛైర్మెన్ వీరయ్య తో వివరంగా చర్చించడం జరిగింది అని అన్నారు. గత 2 నెలల నుండి కాంగ్రెస్స్ పీసీసీ, అధ్యక్షుడు, మంత్రులు, సీనియర్ నాయకుల్ని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.చివరిగా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం, చైర్మన్ వీరయ్య ద్వారా, ఆయన చొరవతో ప్రత్యేక కృషితో ఆయన హామీతో ముఖ్యమంత్రి ని ఒప్పించి, తెలంగాణలో పంచాయితీ స్థానిక సంస్థల్లో మొత్తం 26000 వికలాంగులకు, ప్రత్యేకంగా మహిళలు 13000 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయని ఆశిద్దాం.. అని అన్నారు తప్పక కృషీ చేసి గొప్ప ఫలితం, 26000 మందికి వికలాంగుల రాజకీయ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తానని హామీ కూడా ఇచ్చారు. అని తెలిపారు.పంచాయితీలో 26000 వికలాంగులకు నామినేటెడ్ అవకాశాలు కల్పించే విషయంలో సంఘాలు, నాయకులు అందరం పూర్తిగా సహకరిద్దామని విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులే గెలుస్తున్నారు: ఈటెల

● రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదు..



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 25:** గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధమ ల్యాజ?ఓటు వేసి గెలిపించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఓటమిని అంగీకరించారని అన్నారు. ధైర్యం ఉంటే సీఎం రేవంత్ రెడ్డి 317 జీవోను సవరిస్తున్నానని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను ఇప్పటికే ఐదు డిఏలు పెండింగ్ పెట్టాడని అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కాలేజీలకు రావలసిన రీఎంబర్స్మెంట్ ఫీజు ఇంతవరకు రాలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దమ్ము బిజెపికి ఉందన్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు కాషాయం పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. మొన్నటివరకు బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇదే తరహాలో వ్యవహరిస్తుందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మల్కా కొమురయ్య, అంజిరెడ్డి, నాయకులు గోమాస శ్రీనివాస్, గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, రావుల రాజేందర్, కందుల సంధ్యారాణి, బల్మూరి వనిత అమరేందర్ రావు, యాదగిరి సత్తయ్య, మెరుగు హనుమంతు గౌడ్ పాల్గొన్నారు.


# వేలాల గట్టు మల్లన్న జాతరకు సర్వం సిద్ధం..

● భక్తుల కోరికలు తీర్చే గట్టు మల్లన్న..



**అక్షరవేదం/జైపూర్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని గట్టు మల్లన్న శైవ క్షేత్రం వేలాల జాతర కు భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ, దేవదాయ శాఖ, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేలాల జాతరలో ప్రధానంగా మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ముందుగా గోదావరి నది నీటితో స్వామివారి ఆలయాన్ని శుద్ధి చేస్తారు. మహాశివరాత్రి పర్వదినం రోజు కొండమీద వెలసిన మల్లికార్జున స్వామి గట్టు మల్లన్నకు బోనాలు సమర్పించి ప్రత్యేక పట్టణాలతో స్వామివారిని దర్శించుకుని దీప ధూప నైవేద్యాలతో స్వామివారికి మొక్కులు చెల్లిస్తారు. తిరిగి రెండవ రోజు వేలాల గ్రామంలోని వెలసిన మల్లన్నకు పట్నాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ ప్రధానంగా లింగ రూపంలో శివుడికి ఉన్న నీటి చర్మలో ఏ కాలంలోనైనా నీరు రావడం ఇదే నీటిని భక్తులు తీర్థంగా స్వీకరిస్తారు. ఈ నీటితోనే బోనం వండి స్వామికి నైవేద్యంగా సమర్పిస్తారు. మహా శివరాత్రి రోజు కొండపై పూర్తి బోనాలు దీపాలతో వేలాదిమంది భక్తులతో కిటకిట లాడుతారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి నేడు శివరాత్రి పర్వదిన వేడుకలను ప్రారంభించారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు...




**అక్షర వేదం/కమాన్ పూర్ ఫిబ్రవరి 25:** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ మనుమడు షాజన్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. జబ్బార్ ఖాన్ కూతురు మెహవీన్- తఫజుల్ నవాజ్ కుమారుడు సాజన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై కేక్ కట్ చేసి షాజన్ కు తినిపించి చిన్నారిని దీవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎంఏ జమీల్, సుహేల్, అజ్మల్, అఖిల్, షకీల్, వకీల్, అబ్దుల్ అజీజ్, సర్వర్ ఖాన్, షాబాజ్ ఖాన్, అనీష్, మాస్, తదితరులు పాల్గొన్నారు.



# వేలాల గట్టు మల్లన్న జాతరకు సర్వం సిద్ధం

**అక్షరవేదం/జైపూర్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని గట్టు మల్లన్న శైవ క్షేత్రం వేలాల జాతర కు భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ, దేవదాయ శాఖ, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేలాల జాతరలో ప్రధానంగా మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ముందుగా గోదావరి నది నీటితో స్వామివారి ఆలయాన్ని శుద్ధి చేస్తారు. మహాశివరాత్రి పర్వదినం రోజు కొండమీద వెలసిన మల్లికార్జున స్వామి గట్టు మల్లన్నకు బోనాలు సమర్పించి ప్రత్యేక పట్టణాలతో స్వామివారిని దర్శించుకుని దీప,ధూప నైవేద్యాలతో స్వామివారికి మొక్కులు చెల్లిస్తారు.తిరిగి రెండవ రోజు వేలాల గ్రామంలోని వెలసిన మల్లన్నకు పట్నాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఇక్కడ ప్రధానంగా లింగ రూపంలో శివుడికి ఉన్న నీటి చర్మలో ఏ కాలంలోనైనా నీరు రావడం ఇదే నీటిని భక్తులు తీర్థంగా స్వీకరిస్తారు. ఈ నీటితోనే బోనం వండి స్వామికి నైవేద్యంగా సమర్పిస్తారు. మహా శివరాత్రి రోజు కొండపై పూర్తి బోనాలు దీపాలతో వేలాదిమంది భక్తులతో కిటకిట లాడుతారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి మంగళవారం రోజున శివరాత్రి పర్వదిన వేడుకలను ప్రారంభించారు..

# ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి




**అక్షర వేదం/మంథని:** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ఏ సీ పీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏ సీ పీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్ట,నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని వారి కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగిస్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ ప్రిన్సిపాళ్ళు సయ్యద్ సలీం, అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ అనుబంధ సంఘం నూతన నియామకం

**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 25:** టీ జి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వ ర్కర్ యూనియన్ జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ మేరు సంఘ భవనం లో మంగళవారం రోజు రాష్ట్ర కా ర్యదర్శి మారగొని ప్రవీణ్ ఆధ్వ ర్యంలో 13 మండలాల ప్రతినిధు లు పాల్గొని మూడవ మహా సభ ని ర్వహించుకుని ఈ సందర్భంగా జి ల్లా సంఘం నూతన కార్యవర్గన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సం దర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ మాట్లాడుతూ మార్చి 28న పార్లమెంటు ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని వి జయవంతం చేయాలని పిలుపుని చ్చారు నూతన కార్య వర్గం ము ఖ్య సలహాదారులుగా సుతారి రాములు మునుగురి హనుమంతు జిల్లా అధ్యక్షునిగా మెట్ పల్లి ప ట్టణనికి చెందిన ఏశమేని గణే ష్ ప్రధాన కార్యదర్శి గా రామిల్ల రాం బాబుసహాయ కార్యదర్శి మాడిశెట్టి కిరణ్ కుమార్ మల్లారపు నరస య్య పొన్నం శ్రీనివాస్ ఉపాధ్యక్షు లుగా మామిడి రాజన్న ఇల్లాల రవి పొట్ట ప్రసాద్ కోశాధికారిగా పూదరి మల్లేశం కార్యవర్గ సభ్యులుగా కొ మరోజి రాజేందర్ తదితరులను ఎన్నుకున్నారు






## అల్లకట్టు సత్యనారాయణకి కవి సేన అభినందన పత్రం

**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 25:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ కుచెందిన ప్రభుత్వ హింది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు రాష్ట్రీ య ఉపాధ్యాయ పండిత పరిషత్ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు జాతీయ అంతర్ జాతీయ అవా ర్డులు పొందిన స్కౌట్ మాస్టర్ గా వివిధ సామాజిక సేవలు అందిం చిన అల్లకట్టు సత్యనారాయణ కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనా పద అ కాడమీ పొట్లూరి హరి కృష్ణ అధ్యక్ష త లో నిర్వహించిన అంతర్జాలా క వి సమ్మేళనం లో కవి సేన కవి స మ్మేళనం ఈ ప్రశాంసా పత్రం అంద జేశారు ఈ సందర్భంగా పలువురు బంధు మిత్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియ జేశారు.

## పట్టభద్రులు నరేందర్ రెడ్డికి పట్టం కట్టాలి



**అక్షర వేదం/ కమాన్ పూర్:** కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ కమాన్ పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ నాయకులు పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, సింగిల్ విండో చైర్మన్ ఎనగంటి భాస్కర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, సయ్యద్ ఇక్బాల్, అనవేన లక్ష్మీరాజ్యం, బొజ్జ సాగర్, గెల్లు లింగయ్య, చాట్ల రాయమల్లు, నక్క శంకర్, సామ్రాట్ రాజేష్, అహ్మద్, నీల రాజయ్య, మల్యాల నరేష్, మల్యాల చిన్న తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు లల్లు, మల్యాల మహేష్, పంజా సాయిరాం, తాటికొండ రాజశేఖర్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘ ఆద్వర్యంలో పలువురికి నియామక పత్రం అందజేత



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 25:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆ ధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మె ల శంకర్ పలువురికి నియామక ప త్రలు అందజేశారు.జాతీయ బిసి సంక్షేమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మంత్రి నందకిషోర్ మరియు మెట్ పల్లి మండల అ ధ్యక్షులుగా చింతకుంట దేవేందర్ ల కు నియామక పత్రం అందజేశారు.నూతనంగా నియమకైన వారిని పలువురు అభినందించారు ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొ మ్మెల శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ నల్ల వెంకటేశ్వర్లు మెట్ పల్లి మండల్ డివిజన్ అధ్యక్షులు ఆకు ల శ్రీనివాస్ పూదారి సుధాకర్ గౌడ్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ గంగోని సు రేష్ అంజయ్య భాష నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపాలెం గ్రామ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### - సంపతి గోపి యాదవ్ గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు



**అక్షర వేదం/మఠంపల్లి:** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు సంపతి గోపి యాదవ్ యువ జన సంఘం అధ్యక్షులు ఈ కార్యక్రమంలో గోవిందు గురువులు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు

## ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్..

### ● భవిష్యత్తు పాలన బిఆర్ఎస్‌దే: కోరుకంటి చందర్



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 25:** గులాభీ శ్రేణులు పార్టీ పటిష్టత భవిష్యత్ లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారత రాష్ట్ర సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని లో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ మాట్లాడుతూ,అబద్దాల హామిలతో గద్దెనేక్కినా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రాబోయే రోజులు మనవే నని....గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని చందర్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణుల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు మూల విజయ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ జడ్పిటీసీ అముల నారాయణ, మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, కల్వచర్ల కృష్ణవేణీ, బాదె అంజలి, ముదాం శ్రీనివాస్, గోపు అయిలయ్య, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చ వేణు, తిరుపతి, రాకం వేణు, జె .వి.రాజు, బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, కన్నూరి సతీష్ కుమార్, కొలిపాల మధుకర్ రెడ్డి, బండారి ప్రవీణ్, ఆర్నపల్లి శ్రీనివాస్, మెరుగు పోషం, జక్కుల తిరుపతి, మామిడాల ప్రభాకర్, కొల లత, పిల్లి రమేష్, తోట వేణు, మేడి సదానందం, బొబ్బిలి సతీష్, మాదాసు రామమూర్తి నిట్టూరి రాజు మహేందర్, ఆవునూరి వెంకటేష్ కొడి రామకృష్ణ, చల్లా రవీందర్ రెడ్డి, ఆడప శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, ప్రశాంత్ ముదిరాజ్, యాసర్ల తిమ్మెతి, ముద్దసాని సంధ్యా రెడ్డి, కిరణ్ జీ, స్వప్న పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 25:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభ య ఆంజనేయ స్వామి దేవాల యంలో అంగరంగ వైభవంగా శివ రాత్రి వేడుకలుజరిగాయి.అందులో భాగంగా మంగళవారం ఉదయం గణపతిపూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం జరిగింది.ఆలయ కా ర్యవర్గ సభ్యులు గుడికందుల శ్రీని వాస్ ఇంటి నుండి పుస్తెలు మట్టెలు తేవడం జరిగింది. అలాగే కార్యవర్గ సభ్యులు బోననగిరి శ్రీనివాస్ గృ హం నుండి పట్టువస్త్రాలు కళ్యా ణం సామాగ్రి పూలు పండ్లు పలు వురు ముత్తయిదువలు తీసుకు వచ్చి కళ్యాణం ఘనంగా నిర్వహిం చారనిసామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు.ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్సీటి.జీవన్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్ ప ర్సన్ అడువాల జ్యోలక్ష్మణ్ పాల్గొ ని ప్రత్యేక పూజలు చేశారు. దాత లకు స్వామివారి ప్రసాదం వేద బ్రా హ్మణులచే అందించారు.ఈ కార్య క్రమంలో ప్రముఖ వేద పండితులు పురాణ బ్రహ్మ బిరు దాంకితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ళ విశు శర్మ నారాయణ శర్మఆలయ అర్చకులు రోహిత్ శర్మ కళ్యాణం క్రతువు ని ర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ లయ ఫౌండర్ చైర్మన్ బట్టు సుధా కర్ ట్రస్ట్ సభ్యులు కొత్త మోహన్ వీ రభత్తిని శ్రీనివాస్ గుడిగందుల శ్రీని వాస్ కొత్తపల్లి శ్రీనివాస్ ముసిపట్ల లక్ష్మీనారాయణ కొత్తపల్లి నాగభూషణం ఉటూరి ఉమాపతి బోనగిరి శ్రీనివాస్ బట్టు అరుణ్ అనంతుల ప్రేమ్ కుమార్ ఎర్ర రంజిత్కుమార్ మానుక సంతోష్ ఎనగందుల నాగ భూషణం రాచకొండ మురళీధర్ నూనె రాధాకృష్ణ సామాజిక కార్య కర్త తవుటు రామచంద్రం భక్తులు మాతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 25:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీ సీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రా వు పత్రిక సమావేశంలో మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్కూ రి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధా న్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్ట భద్రుల సమస్యలు పరి ష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న దని యువత తప్పకుండా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభ ద్రుల తరఫున ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పట్ట బద్రులకు ఏ స హాయం కావాలన్నా మీకు అండగా ఉంటామని అన్ని విధాల సమ స్య లకు ముందుండి పరిష్కరిస్తామని తప్పకుండా కాంగ్రెస్ అభ్యర్థి నీ ఎ మ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూ న గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ సెల్ జా యింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి రుత్త నారాయణ మె ట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా మల్లా పూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ దామెర రా జశేఖర్ రెడ్డి అశోక్ జిల్లా యూత్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకే ష్ యూత్ నియోజకవర్గ సెక్రటరీ అ మ్ముల పవన్ నల్లూరి సాగర్ మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యండి జాఫ ర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపల్లి గణేష్ గోపిడి నరేష్ బైండ్ల శ్రీకాం త్ కొంపెల్లి రాజయ్య దుంగేరి నరే ష్ రెబ్బాస్ మల్లేష్ ఎట్టెంమల్లేష్ ము ద్దం ప్రశాంత్ కూన సాయితేజ ప్ర ణయ్ వినీత్ సమీర్ సర్కార్ కాం గ్రెస్ నాయకుల తదితరులు పా ల్గొన్నారు

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యం....

### ● మంచిర్యాల డీసీపీ భాస్కర్....



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ ఫిబ్రవరి 25:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలలో భాగంగా 27వ. తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా బ్యాలెట్ ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద, తిరిగి స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో సిసిసి నస్పూర్ లోని ఎ ఎస్ ఆర్ కన్వెన షన్ హాలు నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ భూత్ల వద్ద, ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ..ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా, అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని డిసీపీ సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి..



**అక్షర వేదం/హైదరాబాద్ ఫిబ్రవరి 25:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయకమిషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఓ వైపు సహాయక చర్యలు మరింత వేగంగా కొనసాగిస్తూనే.. జరిగిన ప్రమాదానికి బాధ్యులైన వారిపై విచారణ జరిపించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తాజాగా జరిగిన ఎస్ఎల్‌బిసి సొరంగం ప్రమాదం కారణంగా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లిందని తెలిపారు.ఈ ప్రమాదాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమిషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరంలో భాగమైన బ్యారేజ్‌లో ఒక పిల్లర్‌కి పర్రె పడితే.. కాళేశ్వరం కూలిపోతుందని, లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. మరి సుంకిశాల రిటర్నింగ్ వాల్ కూలిపోతే, ఖమ్మంలో పెద్ద వాగు బ్రిడ్జి కూలిపోతే, %యాదీజ% టన్నెల్ కూలిపోతే ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదని%ౌా% బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి సహా, అనేక అంశాలపై న్యాయ కమిషన్ల ఏర్పాటు కోసం డిమాండ్ చేశారని.. రాష్ట్రంలో వారు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక న్యాయ కమీషన్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాజా ఘటనలపై వెంటనే న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఆర్మీ, ఇతర సంస్థల సహాయంతో ఎస్ఎల్‌బీసీ టన్నల్ లో చిక్కుకున్న వారిని వెంటనే వెనక్కి తీసుకువచ్చేలా ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని కోరారు.ఉత్తమ్, కొమటిరెడ్డి రెడ్డిలపై కేటీఆర్ ఫైర్‌సొరంగ ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచినా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు చెప్పిందే చెబుతున్నా రని విమర్శించారు. ఎనిమిది మంది తప్పిపోగా.. యంత్రాలకు 300 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు.అసలు ప్రభుత్వం టన్నెల్ పనులు పునఃప్రారంభించే ముందు ఎలాంటి సాంకేతిక అధ్యయనం చేయకపోవడమే ఈ ఘటనకు కారణమని కేటీఆర్ స్పష్టం చేశారు. అందుకే సొరంగం ప్రమాదంపై విచారణ జరిపాలని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నామని కేటీఆర్ తెలిపారు.

## నీర చరిత్రను తుడిపేసే కుట్ర..

### ● గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎల్లికట్టే విజయ్ కుమార్ గౌడ్



**అక్షర వేదం,హైదరాబాద్:** కుల వృత్తులపై గౌరవం ఉంటే రాష్ట్రవ్యాప్తంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. కొత్తగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేస్తారనుకుంటే నెక్లెస్ రోడ్ లో ఉన్న నీరా కేఫ్ ను ఎత్తివేసి నీరా చరిత్రను తుడిచిపెసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద గౌడ కులస్తుల తో కలిసి ఆయన మాట్లాడారు. జనాలు తాగే పాలపై దృష్టి పెట్టకుండా కేవలం రెండు శాతం ప్రజలు తాగే కల్తీకల్లు పైన దృష్టి పెట్టి నకిలీ పేరుతో గౌడ కులస్తులను వేధిస్తున్నారని మండి పడ్డారు. నీరా కేఫ్ అంటే కేవలం భవనం కాదని గౌడుల ఆత్మగౌరవ ప్రతీకగా భావిస్తున్నామని తెలిపారు. వృత్తిలో మరణించిన గౌడ కులస్తులకు పెండింగ్ లో ఉన్న 14 కోట్ల ఎక్స్‌గ్రేషియాను వెంటనే ఇవ్వాలని కోరారు. నీరా కేఫ్ ను తొలగించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

**- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి**

**అక్షర వేదం/కరీంనగర్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పట్టబద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పట్టభద్రులు, పార్టీశ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని కోరారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేయాలని ఆయన కోరారు. పోలింగ్ రోజున పట్టబద్రులంతా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. పట్టబద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు వేశారో లేదో వాకబు చేయాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పలువురు పట్టబద్రులకు స్వయంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుదు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **మానకొండూర్‌లో.....** మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పట్టబధ్రులకు స్వయంగా ఫోన్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టి. తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు మన్మథరెడ్డి, కోంద్ర సురేష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో శివరాత్రి సంబురం

- అర్ధరాత్రి రాజన్నకు రుద్రాభిషేకం
- పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి పొన్నం.
- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
- రాత్రి 11 నుంచి 1.30 వరకు స్థానికులకు దర్శనం
- బుధవారం ఉదయం నుంచి దర్శనాలు, మొక్కుబడులు
- 2.03 కోట్లతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు.
- 1800 మంది పోలీసులు, 900 సీసీ కెమెరాలు
- మూడు రోజుల పాటు కొనసాగనున్న ప్రత్యేక పూజలు.








**అక్షర వేదం/వేములవాడ:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మంళవారం ఉదయం 5 గంటలకు లక్ష్మి గణపతిపూజ, ప్రాతఃకాల పూజలు నిర్వహించి శివరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. రాజన్న ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాత్రి ఏడు గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. అలాగే రాత్రి ఏడున్నర గంటలకు టీటీడీ తరుఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు శివార్చన రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభించనున్నారు. **ప్రత్యేక ఆకర్షణగా విద్యుత్ దీపాలంకరణ..** మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా.. ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా మహా జాతర వేడుకలను నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి జాతరకు ప్రభుత్వ యంత్రాంగం రూ. 2.03 కోట్లు మంజూరు చేసింది. సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు వస్తారనే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శనాల కోసం ఆలయంలో నాలుగు క్యూలైన్లు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. పుష్కరిణి వద్ద భక్తులకు నీడ కల్పించేందుకు షామియానాలు వేయించారు. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా, ఎస్పీ అఖిల్ మహాజను పర్యవేక్షిస్తున్నారు. **15 వైద్యకేంద్రాలు.. 10 సహాయ కేంద్రాలు..** జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలను అందించనున్నారు. 15 ప్రాథమిక వైద్యచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. తిప్పాపూర్, జగిత్యాల ప్రయాణ ప్రాంగణాలు, నాంపల్లిగుట్ట, అమ్మవారి కాంప్లెక్స్, ఈవో కార్యాలయం, ఆలయ ప్రధానద్వారం, వైద్యశాలలో అత్యవసచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. 104, 108 వాహనాలతో పాటు రెండు బైక్ అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. రాజన్న ఆలయ యంత్రాంగం పది చోట్ల భక్తులకు సహాయకేంద్రాలను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు వాహనాలు నిలిపేందుకు పలుచోట్ల 12 ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. గుడిచెరువులో 25 ఎకరాల విస్తీర్ణంలో వీఐపీ, సాధారణ భక్తులకు వేర్వేరుగా పార్కింగ్లు ఏర్పాటు చేశారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో, మున్నూరు కాపుసత్రం పక్కన, శాత్రాజుపల్లిరోడ్లులో, వేములవాడ మార్కెట్ యార్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బైపాస్ రోడ్డులో పలు స్థలాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు రద్దీగా ఉండే 20 ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. **1200 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..** వేములవాడలో జరగునున్న శివరాత్రి ఉత్సవాలకు 1200 బస్సులను నడిపేందుకు ఆర్టీసీ నిర్ణయించింది. జగిత్యాల బస్ స్టాండ్ ప్రాంతం, వేములవాడ ప్రధాన బస్టాండ్ల నుంచి ఆర్టీసీ సేవలను అందించనున్నారు. సికింద్రాబాద్ బస్టాండ్ నుంచి రోజూ ప్రతి పది నిమిషాలకు ఒక్కబస్సు, జాతర ప్రత్యేక బస్సులు, 32 సాధారణ బస్సులను నడిపిస్తారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డిల బస్టాండ్ల నుంచి నిర్విరామంగా నడిపించనున్నారు. మరో పదిహేను మినీ బస్సులను పట్టణంలో బస్టాండ్ల నుంచి ఆలయానికి ఉచితంగా నడిపించనున్నారు. **1800 మంది పోలీసులు.. 900 సీసీ కెమెరాలు...** పట్టణంలోని, అలాగే ఆలయ పరిసరాలు ప్రాంతాల్లో 900 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఆరుగురు డీఎస్పీల పర్యవేక్షణలో సుమారు 1800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీసులను అవసరం బట్టి వినియోగించుకున్నారు. క్యూలైన్లల్లో తొక్కిసలాట జరుగకుండా చర్యల కోసం సిబ్బందిని కేటాయించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచి, ఐడీ పార్టీ పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించనున్నారు. మూడు అగ్నిమాపక వాహనాలు, మూడు మొబైల్ వాహనాలను అందుబాటులో ఉంచారు. **మంగళవారం రాత్రి 11 గంటల నుంచి...** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం భక్తులకు స్వామి వారి లఘు దర్శనం ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి 11 గంటల నుండి అర్ధరాత్రి 1-30 గంటల వరకు పురజనులకు సర్వదర్శనం ఉంటుంది. రాత్రి 1.30 గంటల నుండి 2.30 గంటల వరకు దాతలు, స్థానిక అధికారులకు ప్రత్యేక దర్శనం ఉంటుంది. తెల్లవారు జామున 3.30 గంటల నుండి 3.40 గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు. 3.40 గంటల నుండి 4.20 గంటల వరకు వరకు సుప్రభాత సేవ ఉంటుంది. ఉదయం 4.30 గంటల నుండి 6 గంటల వరకు ప్రాత:కాల పూజ అనువంశిక అర్చకుల దర్శనం. ఉదయం ఆరు గంటల నుంచి సాధారణ దర్శనాలు, మొక్కుబడులు ఉంటాయి. సాయంత్రం 6.05 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణమండపంలో మహాలింగార్చన. రాత్రి 11.35 గంటలకు లింగోద్భవ కాలమందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుంది.

## మాజీ మైనారిటీ అధక్షుడు అధ్వర్యంలో గ్రీన్ టైగెర్స్ జెర్సీ పంపిణి

**అక్షర వేదం/పరకాల, ఫిబ్రవరి25:** పరకాల పట్టణానికి చెందిన మైనారిటీ యువకుల గ్రీన్ టైగెర్స్ క్రికెట్ టీం కి జెర్సీ పంపిణి చేసిన మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అలీ. ఇట్టి కార్య క్రమానికి ముఖ్యఅథిదిగా పాల్గొన్నటువంటి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి , ఇట్టి కార్యక్రమము లో పాల్గొన్న వారు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునా రాయణ ,పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగారాజు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులూ గుడెల్లి సదన్ ,ఉడుత సంపత్ ,దాసు , డాక్టర్ రోహిత్ ,వెంకటేష్ రాకేష్ లు పాల్గిన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి..
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలి..
- రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 25:** రామగుండం కార్పోరేషన్ పరిధిలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రైయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్డగుంటపల్లి లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని, ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు. రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒకేసారి జనం అధికంగా గుమి కూడకుండా, ప్రణాళిక బద్ధంగా అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల పట్టభద్రుల ఓట్లు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికే..

- బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే
- దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్



**అక్షరవేదం/కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 25:** చివరిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ డివిజన్ మారుతినగర్ లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి, పట్టభద్రులను నేరుగా కలిసి ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి వేయాలని ఓటు అభ్యర్థించడం జరిగింది, ఈ సందర్భంగా విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి గడిచిన కాలంలో నిరుద్యోగ యువత కోసం 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయాన్ని, రాష్ట్రానికి దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన అంశాన్ని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి విడుదల చేసిన నిరుద్యోగ క్యాలెండర్ ప్రకారం భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన స్పష్టమైన హామీని విశ్వసిస్తున్న అన్ని వర్గాల పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డికి తమ ఓటు వేయబోతున్నారని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నామని, నిన్న కరీంనగర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభ విజయవంతం కావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి మోసం చేసిన కేంద్రంలోని బిజెపి పార్టీని, రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించి ఉద్యోగ నియామకాలు చేపట్టకపోగా పేపర్ లీకేజీలకు కారణమై విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ పార్టీని, వారు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని విజ్ఞులైన పట్టభద్రులు నమ్మే పరిస్థితి లేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ ప్రకటించి ఒక సామాన్య పేదవాని బిడ్డ డిగ్రీ ఇంజనీరింగ్ పూర్తిచేసి నేడు సమాజంలో ఉన్నత స్థానంలో కొనసాగుతుండడం తెలంగాణ సమాజం ఎన్నటికీ మరవదని, వీటన్నిటి పై సంపూర్ణ అవగాహనతో ఉన్న తెలంగాణ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## మాదిగ అమరుల కుటుంబాలకు దక్కిన అరుదైన గౌరవం

**- అమరుల కుటుంబ సభ్యుల కాళ్ళు కడిగిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ ఎమ్మెల్యే, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాదిగ అమరుల కుటుంబ సభ్యుల కాళ్ళు కడిగి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని టూరిజం ప్లాజా లో జరుగుతున్న మాదిగ అమరుల సంస్మరణ సభలో మంత్రి దామోదర రాజనర్సింహ ఈ విధంగా కాళ్ళు కడిగి అమరుల కుటుంబాలను గౌరవించారు. దళిత కులాల్లో అసమానతల వల్లే ఆందోళనలు, మనస్పర్థలు మొదల య్యాయని ఆయన అన్నారు. హక్కుల సాధనలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. అమరుల కుటుంబా లకు ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

